ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అందరి భాగస్వామ్యం, తోడ్పాటుతోనే వికసిత్ భారత్ కల సాకారం కాగలదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లను ఏ ఒక్క దేశమూ తనంతట తాను ఎదుర్కోలేదని, సమష్టిగా పని చేయడమే ఉత్తమ మార్గమని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు.

3. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది సాంకేతికత, సామర్థ్యాల పెంపు కోసం ఉద్దేశించిన అటవీ సంరక్షణ ప్రాజెక్ట్ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి భూపేందర్ పటేల్ ప్రారంభించారు.

4. జపాన్ ఏషియన్ గేమ్స్ మిక్స్ డ్ టీమ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పోటీలో భారత జంట స్వర్ణ పతకాన్ని సాధించింది.

**PM-SEVA-YATRIS-INTERACTION**

అందరి భాగస్వామ్యం, తోడ్పాటుతోనే వికసిత్ భారత్ కల సాకారం కాగలదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా వారణాశి నుండి వడ్ నగర్ వరకు సేవా యాత్రికులు చేపట్టిన యాత్ర సందర్భంగా వారితో మోదీ అంతర్జాలం ద్వారా ముచ్చటించారు. తన జీవితాన్ని తీర్చిదిద్దిన విలువలను వడ్ నగర్ తనకు అందించిందని, ఇక కాశీ ఆ విలువలను అనేక సేవా పరమైన రంగులు జోడించిందని అన్నారు. ప్రభుత్వ

పథకాల లబ్ధి పొందినవారి స్పందనను యువత స్వయంగా తెలుసుకుంటున్నారని, యువత కూడా సేవ లోని ఆనందాన్ని తెలుసుకోవడం తనకి సంతోషాన్ని ఇస్తుందని అన్నారు.

బైట్ ... ప్రధానమంత్రి యోజన

గత 12 ఏళ్లలోని దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య వ్యత్యాసం తగ్గుతు వస్తోందని, గ్రామాల్లో మౌలిక వసతులు గణనీయంగా అభివృద్ధి చెందాయని, మహిళల్లో స్వావలంభన పెరిగిందని అన్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన నేర్పిన సేవా, సంతులనం, ఓర్పు, సహకారం, సానుకూల ధృక్పదం, అర్థం చేసుకునే తత్వం, చర్చలు అనే ఏడు సూత్రాలు మరలా గుర్తు చేసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రధానితో జరిపిన సంభాషణ సందర్భంగా సేవా యాత్రీకులు తమ అనుభవాలను పంచుకున్నారు.

**NSD**

**VP-IN STEP INTERACTION**

నానాటికీ మరింత దగ్గరవుతున్న ప్రపంచంలో ఎదురయ్యే సమస్యలు ఏ ఒక్క దేశమూ తనంతట తాను ఎదుర్కోలేదని, సమిష్టిగా కలిసి పని చేయడమే మార్గమని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. అంతర్జాతీయ వ్యూహాత్మక సంధాన కార్యక్రమం ఇన్ స్టెప్ నాలుగో సంచికలో భాగంగా ఈరోజు ఉప రాష్ట్రపతి భవన్ లో రాధాకృష్ణన్ ప్రతినిధులను కలుసుకున్నారు. భారతీయ సిద్ధాంతాలైన వసుధైక కుటుంబం, ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు ప్రపంచ ప్రజలందరూ ఒక ఇంటివారెనని తెలుపుతాయని అన్నారు. ఈ ధృక్పదమే భారత్ జీ20 అధ్యక్షతకు మౌలిక సూత్రంగా నిలిచిందని, సమ్మిళిత, సహకార స్ఫూర్తితో ఇతర దేశాలతో అనుసంధానమయ్యేందుకు దారి చూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ డిఫెన్స్ కాలేజ్ కమాండెంట్, ఎయిర్ మార్షల్ మనీష్ కుమార్ గుప్తా తమ స్వాగత సందేశంలో నేషనల్ డిఫెన్స్ కాలేజ్ అత్యుత్తమ వ్యూహాత్మక శిక్షణను అందిస్తుందని, ఇన్ స్టెప్ కార్యక్రమం ప్రాంతీయ భద్రతా, మిత్ర దేశాల మధ్య సహకార పెంపుకు ఉద్దేశించిందని చెప్పారు.

**NSD**

**BHUPENDER---FOREST-PROJECT**

అటవీ సంరక్షణ పద్ధతుల బలోపేతానికి ఉద్దేశించిన కేపాసిటి ENHANCEMENT FOR EFFICTIVE FOREST MANAGEMENET PROJECT అనే కార్యక్రమాన్ని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ... ఇటువంటి ప్రాజెక్టుల వల్ల క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బంది సాంకేతిక, సామర్థ్యాల పెంపు తద్వారా కార్చిచ్చుల కట్టడి, జీవ వైవిద్య సంరక్షణ, పర్యావరణ అనుకూల చర్యలను తీసుకునే వీలు కలుగుతుందన్నారు. ప్రాజెక్టులో పరిశోధన, పైలట్ ప్రాజెక్టులు కూడా భాగం కాగలవని చెప్పారు. రాష్ట్రాల అటవీ సంరక్షణ కేంద్రాల్లో మరింత సృజనాత్మకతను ప్రాజెక్ట్ ప్రోత్సహిస్తుందని చెప్పారు. దాదాపు 537 కోట్ల రూపాయలు కేటాయించిన ఈ కార్యక్రమం ద్వారా అటవీ సంరక్షణ అధికారులు, సిబ్బందికి మెరుగైన శిక్షణ, సమస్యలను ఎదుర్కోవడంలో తర్ఫీదు అందుతుందని చెప్పారు.

**NSD**

**GOYAL - PAFI FORUM**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత భాగస్వామ్యం పెరుగుతోందని , వాల్యూ, సప్లై చేయిన్లలో తన ఉనికిని బలపరచుకునే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోందని కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా - PAFI 13వ వార్షిక సమావేశంలో ప్రసంగించిన మంత్రి , నాలుగు ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ అయిన భారత్ వివిధ దేశాలతో వాణిజ్య ఆర్థిక భాగస్వామ్యాలను , ఒప్పందాలకు సంబంధించిన చర్చల్లో 30 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకోనున్న బలమైన స్థానం నుంచీ పాల్గొంటోందని అన్నారు.

బైట్ ... పియూష్ గోయల్

**NSD**

**MAKE IN INDIA 12 YRS:**

ఉత్పాధన, డిజైన్, సృజనాత్మకతల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా నిలవాలన్న ఆకాంక్షతో 2014లో ప్రారంభించిన కార్యక్రమం మేకిన్ ఇండియాకు నేటితో 12 ఏళ్లు పూర్తయ్యాయి. ఉత్పాదన, పెట్టుబడులు, సామర్థ్యాల పెంపు ద్వారా ఈ కార్యక్రమం భారత పారిశ్రామిక రంగ

ముఖచిత్రాన్ని మార్చి వేసింది. తయారీరంగంలో అనేక కొత్త అవకాశాలు కల్పిస్తూ... పారిశ్రామికవేత్తలకు, మదుపరులకు మేకిన్ ఇండియా కీలకంగా మారింది. తదనంతర కాలంలో మేకిన్ ఇండియా 2.0 గా పరివర్తన చెందిన కార్యక్రమం ఈనాడు 15 పారిశ్రామిక, 12 సేవ రంగాలతో కలిపి 27 రంగాలకు విస్తరించింది. మినిమం గవర్నమెంట్, మాగ్జిమమ్ గవర్నెన్స్ అతి తక్కువ ప్రభుత్వ జోక్యం, సమర్థమైన పాలన అనే సూత్రం ఆధారంగా అనుమతులు, విధానాలను సరళీకరించింది. మేకిన్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఎలక్ట్రానిక్ రంగం, రైల్వేలు, రక్షణ రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుని తయారీ అనేక రెట్లు పెరిగింది.

**NSD**

**ANALOGUE PANEER**

దేశ ఆహార భద్రత ప్రాధికార సంస్థ FSSAI ఎనలాగ్ పనీర్ ఉత్పత్తిని , అమ్మకాలను నిషేధిస్తున్నట్టు ప్రకటించింది. పాడి రంగంలో ఎనలాక్ పేరిట అమ్మకాలు జరుపుతున్న ఉత్పత్తిలో ఇకపై పనీర్ అన్న పదాన్ని వాడరాదని ప్రకటన తెలిపింది. ప్రభుత్వం తీసుకునే చర్య వల్ల వినియోగదారులకు తాము కొనుగోలు చేసే ఉత్పత్తులపై అవగాహన పెరిగి స్పష్టత ఏర్పడుతుందని భావిస్తున్నారు.

**NSD**

**ఇరాన్ హర్మూజ్**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు హర్మూజ్ జలసంధిని తిరిగి ప్రారంభించేందుకు, అణు కార్యక్రమంపై చర్చించేందుకు తమ దేశం 7 రోజుల పథకాన్ని సిద్ధం చేసిందని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీ చెప్పారు. న్యూయార్క్ టైమ్స్ పత్రిక కథనం ప్రకారం అరాగ్చీ తమ ప్రతిపాదనను మధ్యవర్తుల ద్వారా ఐక్యారాజ్య సమితికి చేర వేశారని, షరతులకు లోబడి 7వ రోజు జలసంధి పున ప్రారంభం, అణు కార్యక్రమంపై చర్చలు ఉండగలవని తెలియజేశారు. అమెరికా, ఇజ్రాయెల్ తమ దేశంపై సైనిక దుశ్చర్యలకు పాల్పడుతున్నప్పటికి ఇరాన్ దౌత్యానికే ప్రధమ ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి చెప్పారు. ఈ

జూన్ లో కుదిరిన ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గౌరవించలేదని ఇరాన్ రాష్ట్రపతి మసూద్ పెజెష్కియాన్ ఆరోపిస్తూ... టెహ్రాన్ చర్చలకు ఎల్లప్పుడు సిద్ధమే అని చెప్పారు.

**NSD**

**PM-DEENDAYAL-UPADHYAYA-TRIBUTE**

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళులర్పించారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు చెందిన వారి అభివృద్ధి ద్వారానే జాతి నిర్మాణం సాధ్యమని ఉపాధ్యాయ భావించేవారని ఆయన అంత్యోదయ సిద్ధాంతం నేటికి ప్రజా సంక్షేమం, జాతి పురోభివృద్ధిలకు దారి చూపుతోందని అన్నారు.

**NSD**

**RURAL-YOUTH---SKILL**

దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌసల్య యోజన 2.0 కింద వచ్చే నెల నుంచి దేశం లోని వివిధ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు ప్రభుత్వం తెలియజేసింది. 3 నుంచి 12 నెలల పాటు సాగే శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా నిరుపేద గ్రామీణ యువతకు ఉపాధి హామిని అందించే కేంద్రీయ పథకం ఇది.

**NSD**

**ASIAN GAMES:**

జపాన్ నగోయాలో జరుగుతున్న ఏషియన్ గేమ్స్ క్రీడల్లో భాగంగా జరిగిన మిక్స్ డ్ టీమ్ 10 మీటర్ల ఏయిర్ పిస్టల్ పోటీల్లో భారత జంట కమల్ జీత్, సురూచి సింగ్ అద్భుత ప్రదర్శన చూపి దేశానికి స్వర్ణాన్ని అందించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు అభినందనలు తెలియజేస్తూ... చక్కని భాగస్వామ్యం, అవగాహన విజయానికి దోహదపడ్డాయని అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ కూడా బంగారు పతకాన్ని గెలిచిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**NSD**

**DG-AKASHVANI-MEETING**

ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ జైన్ ఈరోజు ఆకాశవాణి శ్రీనగర్ లో ప్రాంతీయ ఛానెళ్ల మేనేజర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వికేంద్రీకరణ ద్వారా తమకు దక్కిన అధికారాలను, సౌలభ్యాలను సంపూర్ణంగా వినియోగించుకుని తాము ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించుకోవాలని, అవసరాలను పూర్తి చేసుకోవాలని చెప్పారు. ప్రజా సంక్షేమం, వాణిజ్య అవసరాలకు సమ ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**NSD**

**UP-TRADE-SHOW**

యూపీ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 4వ సంచిక ఈరోజు ఉత్తర్ ప్రదేశ్, గ్రేటర్ నోయిడా లోని ఇండియా ఎక్స్ పో సెంటర్లో ప్రారంభమవుతుంది. 5 రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనను కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంయుక్తంగా ప్రారంభిస్తారు. వివిధ రాష్ట్రాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, తయారీదారులు, ఎగుమతిదారులు ప్రదర్శన ద్వారా నేరుగా ప్రపంచ మార్కెట్ తో అనుసంధానమవగలరని భావిస్తున్నారు.

**NSD**

**WEATHER:**

ఈరోజు చత్తీస్ గడ్, తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు ఉత్తరప్రదేశ్, ఒడిస్సా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, విదర్భ లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురియవచ్చని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళం, జార్ఖండ్, ఉత్తరాఖండ్, మాహే, బీహార్ లో భారీ వర్షాలు కురియవచ్చని ఐఎండీ అంచనా వేస్తోంది.

**NSD**

**BHUVNESH DP-I 25.09.2026**

**REV. PM-SEVA YATRIS INTERACTION**

Prime Minister Narendra Modi has said that Viksit Bharat can be realized only with the contribution and participation of everyone. Mr Modi made these remarks during a virtual interaction with Seva Yatris travelling on the Yatra from Varanasi to Vadnagar under Seva Sankalp Abhiyan. Mr Modi highlighted that Vadnagar gave him the values that shaped his life, while Kashi added countless colours of service to those values. He expressed happiness that young people are also enriching this journey with

the many colours of service.

**(BYTE-NARENDRA MODI)**

The Prime Minister noted that over the past 12 years, the gap between cities and villages in India has narrowed significantly. Today, infrastructure in villages has improved considerably, while self-reliance among the women of the country has also increased.

**(BYTE-NARENDRA MODI)**

Mr Modi said that today marks the birth anniversary of Pandit Deendayal Upadhyaya. He highlighted the seven principles given by Pandit Upadhyaya of service, balance, patience, coordination, positivity, sensitivity and dialogue. He added that every BJP worker takes pride in following the path shown by Pandit Deendayal Upadhyaya with a spirit of service.

**(BYTE-NARENDRA MODI)**

During the interaction these yatris shared their experiences with the Prime Minister. Mr Modi also urged the yatris to maintain a diary and record their experiences during the Yatra.

<><>SAKLEN/1030

**BHUVNESH DP-I 25.09.2026**

**VP-IN STEP INTERACTION**

Vice President C P Radhakrishnan has said that in an increasingly interconnected world, emerging challenges cannot be effectively addressed nations working in isolation. Interacting with participants of fourth edition of International Strategic Engagement Programme IN-STEP at the Uparashtrapati Bhawan today, Mr Radhakrishnan said, the Indian ethos of Vasudhaiva Kutumbakam, one earth, one family and one future reflects collective well being of people around the globe. He said, this philosophy provided an oppurtunity for the foundation during India's G20 presidency and continues to guide India's approach towards inclusive and cooperative international engagements.

**(BYTE : VICE PRESIDENT C P RADHAKRISHNAN)**

In his welcome address, Commandant National Defence College Air Marshal Manish Kumar Gupta said, National Defence College is the highest seat of strategic learning and plays a unique role in shaping strategic thought, leadership within armed forces amongst senior officials of civil services and friedly foreign countries. He said, International Strategic Engagement Programme IN-STEP is an initiative aimed at promoting regional security and closer cooperation among likeminded nations.

**<><>SAKLEN/PHONE/ANUPAM/1142**

**BHUVNESH DP-I 25.09.2026**

**RURAL YOUTH - SKILL**

The government has said that 70 thousand rural youth across States and Union Territories will be provided skill training from next month under the Deen Dayal Upadhyaya Grameen Kaushalya Yojana (DDU-GKY) 2.0. The Deen Dayal Upadhyaya Grameen Kaushalya Yojana is a Centrally Sponsored Scheme providing placement linked skill training to poor rural youth. The duration of the training varies from three months to 12 months. Rural Development Ministry said that all the 31 participating States and UTs have been allocated more than nine lakhs targets under the scheme for two years period.

<><>DIPENDRA/1050

**BHUVNESH DP-I 25.09.2026**

**REV BHUPENDER - FOREST PROJECT**

Union Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav today launched the Workshop on Capacity Enhancement for Effective Forest Management Project in New Delhi. On the occasion, he said that Capacity Enhancement for Effective Forest Management Project holds significant potential for enhancing technical and field-level capabilities in forest fire management, biodiversity conservation and climate action. The Minister also underlined the need for strengthening the capacity of frontline forest personnel from both operational and administrative perspectives. The Minister further highlighted the key components of the project, including research and development for practical technological solutions, and pilot projects for field-level application. He said that these components also include strengthening training institutions for practice-oriented training, and sharing of best practices with SAARC and other developing countries. He further called for translating the workshop's deliberations into tangible action on the ground by combining traditional knowledge, scientific approaches and emerging technologies.

BYTE - BHUPENDER YADAV - IN GNR MAIL

The Project has an outlay of over 537 crore rupees, including a contribution of over 440 crore rupees by Japan International Cooperation Agency. The Environment Minister said that the project marks an important milestone in the decades-long cooperation between India and Japan in the forestry sector. The Ministry of Environment, Forest and Climate Change said that the project envisages strengthening research and development to translate knowledge and research outcomes into improved training and

sustainable forest management practices. It added that the project is aimed at enhancing the capacity of frontline forest personnel in view of changing forest and wildlife management requirements, and emerging climate and environmental concerns. The project is being implemented over seven years, from 2025-26 to 2031-32 and involves all States in India.
<><>SAMARTH/ANUPAM/1148 HRS

**BHUVNESH:: KAMINI DP-I 25.09.2026**

**DG AKASHVANI MEETING**

Director General, Akashvani, Rajeev Kumar Jain, today chaired a review meeting of Regional Channel Managers of the North Zone at Akashvani Srinagar. The meeting is being held to discuss sales and content of Akashvani Regional Channels in the North Zone, besides reviewing their overall performance and functioning. Speaking on the occasion, DG Akashvani Rajeev Jain urged the RCMs to make full use of the powers and flexibility provided under the decentralised framework introduced last year. The DG said the meeting was aimed at understanding the issues faced by RCMs, seeking their feedback and finding solutions to their requirements of RCMs across the country. Mr Jain said the performance of RCMs is reviewed regularly and stressed that both public service and commercial responsibilities have to be taken together. He said the deliberations are important for further strengthening the content and sales performance of Akashvani stations across the country.

**<><><> Ishfaq Shah/SRINAGAR/MAIL/1006 HRS**

**SHUKLA MP-I 25.09.2026**

**PM-DEENDAYAL UPADHYAYA TRIBUTE**

Prime Minister Narendra Modi has paid tribute to Pandit Deendayal Upadhyaya on his birth anniversary today. In a social media post, Mr Modi highlighted that Pandit Upadhyaya regarded the upliftment of the person standing at the last row of society as the foundation of nation-building. The Prime Minister stated that his philosophy of Antyodaya continues to serve as a profound inspiration for public welfare and national progress. On the occasion, Mr Modi urged everyone to reaffirm their resolve to internalize Pandit Upadhyay's thoughts and ideals to fulfill their social and national responsibilities.

**SAKLEN/0744**

**SHUKLA MP-I 25.09.2026**

**MAKE IN INDIA-12 YEARS**

Today marks 12 years of Make in India. It was on this day in 2014 when the initiative was launched with the ambition of becoming a global hub for manufacturing, design and innovation. The initiative has transformed India's manufacturing landscape by expanding production, investment and capabilities across industries. We have a report:

**[V/C- BHANU ENG/SAKLEN HIN]**

*Over the years, Make in India has opened new opportunities for businesses and investors to participate in India's manufacturing journey. The initiative has subsequently been expanded under Make in India 2.0. The initiative now focuses on 27 sectors, which include 15 in manufacturing and 12 in services. The initiative focused on facilitating investment, fostering innovation and developing world-class infrastructure. Guided by 'Minimum Government, Maximum Governance', it has also sought to modernize processes and policies. Under the initiative, India's electronics production increased nearly sevenfold, from 1.9 lakh crore rupees in 2014-15 to over 13 lakh crore in 2025-26. Mobile-phone production rose approximately 33-fold, from 18 thousand crore to 6.27 lakh crore over the same period. During this period, Indian Railways manufactured nearly 55 thousand coaches over 2014-24, while average annual railway coach production rose from less than 3 thousand 300 during 2004-14 to over 5 thousand during 2014-24. Over 6 thousand 6 hundred Linke Hofmann Busch (LHB) coaches were manufactured in 2025-26. Further, under the Make in India initiative, country's indigenous defence production increased from 46 thousand 429 crore in 2014-15 to a record 1.78 lakh crore in Fiancial Year 2025-26, bringing production to nearly four times its 2014-15 level. The initiative now goes beyond producing more goods and focuses on building the skills, technology and capacity needed to make them in India. With Priya Mondal, Bhanu Pratap Singh, Akashvani News Delhi.*

**<><>PRIYA/BHANU/0708**

**SHUKLA DP-II 25.09.2026**

**DAY ASIAN GAMES**

In Asian Games, Indian duo Kamaljeet and Suruchi Singh won gold in the mixed team 10m air pistol event in Nagoya, Japan, today. The pair shot 484.6 in the final to finish 6.6 points ahead of South Korea's Suhyeon Hong and Gaeun Choo, who took silver with 478. Iran won bronze with 415.8.

Kamaljeet and Suruchi had topped the qualification with 587 points, including 29 inner 10s. While, the Indian shooting trio of Rudrankksh Patil, Aishwary Pratap Tomar and Niraj Kumar won silver in the men's 50m rifle 3 positions team event today. India finished with 1762-94x, behind gold medalists China (1766-95x), while South Korea won bronze. Now India is on 12th position with a total of 19 medals including two gold, eight sliver and nine bronze.

**NANDINI/PTI/ANI/0935 HRS**

**SHUKLA MP-I 25.09.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for heavy to very heavy rainfall over Chhattisgarh, East Madhya Pradesh, East Uttar Pradesh, Odisha, Sub Himalayan West Bengal Sikkim and Vidarbha today. According to the weather agency heavy rainfall is also expected over Uttarakhand, Bihar, Jharkhand, Andhra Pradesh, Kerala, Mahe and Telangana for the day. The Met Department also predicted thunderstorms accompanied by lightning and gusty winds over Jammu and Kashmir, Chhattisgarh, Madhya Maharashtra, Marathwada, Andhra Pradesh, parts of North East India and Andaman and Nicobar Islands till tomorrow. For Delhi, the Weather Agency has forecast a partly cloudy sky today. The IMD said, the maximum temperature in National Capital will be around 33 to 35 degrees Celsius while the minimum temperature will hover around 22 to 24 degrees Celsius.

**SAKLEN/0720HRS**